


# ఒక స్నేహితుడు కావాలి

ఉర్దూ మూలం : జిలానీ బానో

తెలుగు అనువాదం - కొమ్మిశెట్టి మోహన్

"అరవై ఐదు సంవత్సరాల రిటైర్డు వ్యక్తికి ఒక స్నేహితుడు కావాలి. అతనికి కుటుంబవుంది. విద్య, ఆదర సత్కారాలు, ఆర్ట్, సంగీతం పట్ల అభిరుచి వుంది. స్నేహితుని ఎలాంటి బలహీనతలనైనా, తప్పులనైనా పట్టించుకోకుండా, అతనితో చేతులు కలపాలనుకుంటున్నాను".

న్యూస్‌పేపర్లో ప్రకటన చదివి డా. నాయక్ నవ్వసాగాడు.

''అరవై ఏడేండ్ల వరకు అతనికి స్నేహితుడే దొరకలేదా?''

''ఎంతమంది స్నేహితులతో శతృత్వం పెంచుకున్నాడో మరి?'' రషీద్ పేకముక్కలు పంచుతూ అన్నాడు.

''అందుకనే అతనికి ఇప్పుడు కూడా ఒక స్నేహితుడూ దొరకడు'' అందరూ ఒక్కసారిగా నవ్వారు.

''ఏ స్నేహితుడు లేకుండానే అరవై ఐదు సంవత్సరాలు గడిపేశాడు. అతన నాలా ఎంత ఒంటరివాడో!'' స్వరణ్‌సింగ్ తల వంచుకుని ఆలోచిస్తున్నాడు. ఇంట్లో భార్య వుంది. పిల్లలున్నారు. చుట్టుపక్కల స్నేహితులున్నారు. చేతిలో రమ్మీ కార్డులు పట్టుకుని నన్నోడించాలనుకుంటున్నారు. ఎవరి వైపు చేయి చాచినా వెనకడుగు వేస్తున్నారు.

స్వరణ్‌సింగ్ టీకప్పు కిందపెట్టాడు. నిస్సహాయంగా చేతులు నలుపసాగాడు.

ఆరోజు ఆదివారం. వారంతా రమేష్ ఇంట్లో కూచుని రమ్మీ ఆడుతున్నారు. రమ్మీ ఆడటం ఒక సాకు మాత్రమే. వారం పొడుగునా అలసటనుంచి, విసుగు నుంచి ఉపశమనం పొందడానికి వారంతా ఏదోఒకచోట కూచుంటారు. బాగా నవ్వుకుంటారు. భార్యాపిల్లలకు దూరంగా, ఆఫీసుకు దూరంగా, రాజకీయాలకు దూరంగా, అక్కడ లేని స్నేహితులను, వారి లోపాల్ని చర్చించుకుని ఆనందిస్తుంటారు. బీర్ తాగుతారు.

''స్నేహితులకి బోర్ కొట్టించి వుంటాడు సాలా! నీ మాదిరి'' నాయక్ బీరు గ్లాసు అందుకుంటూ అన్నాడు.

''అయితే నువ్వు అతని స్నేహితునిగా వుండు. డాక్టరువి కదా! అతని బాధకి మందివ్వు'' అందరూ నవ్వారు.

''ఇంతమంది స్నేహితులిక్కడున్నారు. వీరి ఆగడాలు, అత్యాచారాలు తక్కువగా వున్నాయని మరో హార్ట్ పేషంటుని తెచ్చుకోమంటారా?'' వినాయక్ చెంపపెట్టును తప్పించుకుంటూ అన్నాడు నాయక్.

''ఏదో ఒక పనిమనిషో, ఒక డ్రైవరో కావాలన్నట్లు ఇచ్చాడు ప్రకటన.''

''స్నేహితులు కూడా మార్కెట్‌లో అమ్మకానికున్నారనుకుంటున్నాడు కాబోలు సాలా!''

రియాజ్ పేకముక్కలు టేబుల్ మీద పెట్టి, సిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు.

''నాకెవరైనా స్నేహితుడున్నాడా?'' ఇంతియాజ్ సిగరెట్ వెలిగించి లైటర్ ఆర్పేశాడు.

''అతనికి ఒక స్నేహితుడు కావాలి. కానీ స్నేహితుడెవరో అరవై ఐదు సంవత్సరాల వయసులో కూడా అతనికి తెలియలేదు.''

''నీ ముఖం చూపిద్దాం అతనికి. ఆ తర్వాత స్నేహితుడే వద్దు మొర్రో అంటాడు'' స్వరణ్‌సింగ్ ఇంతియాజ్ పిడికిలి గుద్దు తప్పించుకుంటూ అన్నాడు.

''నా చుట్టూ కూచుని వున్నవారంతా, నా స్నేహితులేనా? పరస్పరం ఒకరి బలహీనతల్ని, తప్పుల్ని వెతికే ప్రయత్నంలో వుంటాం... తర్వాత అతని మూర్ఖత్వ పట్ల అందరి పకపకలు ఒక్కసారిగా ప్రతిధ్వనిస్తాయి.''

''సాలా, ఇంట్లో వారికి బోర్ కొట్టిస్తూ వుంటాడు కాబోలు! అమ్మాయి కాలేజీ నుంచి ఎందుకు రాలేదు? అబ్బాయి ఎక్కడికి వెళ్ళాడు? భార్య ఫోన్‌లో ఎవరితో మాట్లాడింది? నువ్వెక్కడికి వెళుతున్నావు?''

ఈ ఫిర్యాదులన్నీ ఇంతియాజ్‌కు వారి ఇంట్లో ఎదురవుతాయి.

అతను స్నేహితుల్ని తన ఇంటి 'మిసైల్స్' అంటుంటాడు. ఇంతియాజ్‌కు ఆరోజు విషయమే గుర్తొచ్చింది.

అతను ఢిల్లీలో కలుసుకున్న అమ్మాయి నుంచి, ఆరోజు ఫోన్ రావలసి వుంది. అతను భార్యతో అన్నాడు. ''నాకు ఒక అమ్మాయి నుంచి ఫోన్ వస్తుంది. నేను ఇంట్లో లేననీ, సాయంత్రం క్లబ్‌లో కలవమనీ, ఆమెతో చెప్పు.''

కొంచెంసేపటికి ఫోన్ వచ్చింది. భార్య ఫోన్ ఎత్తి అంది, ''నువ్వు ఈరోజు రావద్దు. ఇంతియాజ్ ఇంట్లోనే వున్నాడు.''

అతనికి కోపం వచ్చింది. ''నేనింట్లో లేనని కదా, ఆ అమ్మాయితో చెప్పమన్నాను.''

''కానీ, ఆ ఫోన్ వచ్చింది నాకు...'' భార్య చిరునవ్వుతో అంది. ఇక తను స్నేహితుల్తో కలిసి మద్యం తాగకుండా ఏం చేస్తాడు మరి?

కానీ ఈరోజు అందరూ పగలబడి నవ్వడానికి ఒక విషయం దొరికింది.

''ముందీ విషయం చెప్పండి! మనమెవరికైనా స్నేహితులం కాగలమా?''

రషీద్ అడిగిన ప్రశ్నతో అందరూ నవ్వడం మరచిపోయారు. స్వరణ్ సింగ్ చేతిలోంచి కొన్ని పేకముక్కలు కిందపడ్డాయి. నాయక్ బీర్ గ్లాసు టేబుల్ మీద పెట్టి రెండు చేతుల్తో తల పట్టుకున్నాడు. డా. నాయక్ సివిల్ సర్జన్ అయినప్పటినుంచీ, ఇక్కడేదో అందరూ హృద్రోగులున్నట్లు, అందరికీ ఏంజియోగ్రాం అవసరమన్నట్లు మాట్లాడుతుంటాడు.

పెరుగు వడల నెపంతో ఇంతియాజ్ కొంచెం సేపు పరాచికాలు, సరసం ఆడాలనుకున్నాడు. గ్రూపులో అందరూ ఎవరో ఒకరి భార్యతో సరసాలాడుతూనే వుంటారు.

''అలసిపోయాం బాబూ!'' ఇంతియాజ్ పేకముక్కలు టేబుల్‌పై పడేస్తూ ఒళ్ళు విరుచుకున్నాడు.

''సాధనా! పెరుగు వడలు తినిపించడానికి మమ్మల్ని ఇంకా ఎంతసేపు ఊరిస్తావ్?''

పెరుగు వడల నెపంతో ఇంతియాజ్ కొంచెం సేపు పరాచికాలు, సరసం ఆడాలనుకున్నాడు. గ్రూపులో అందరూ ఎవరో ఒకరి భార్యతో సరసాలాడుతూనే వుంటారు.

కానీ రషీద్‌కు ఒకటే సందేహం. అతను హిందువా? ముస్లిమా?

''ముస్లిం అయితే రిటైరైన తర్వాత అందగత్తెల్ని అందుకునే ప్రయత్నంలో వుంటాడు'' రమేష్ మాటలకు అందరూ నవ్వారు.

''ఒకవేళ హిందువైతే రామ, రామ అంటూనే ఇతరుల సొమ్ము సొంతం చేసుకుంటూ వుంటాడు'' ఇంతియాజ్ అన్నాడు.

''భాయ్, స్వరణ్‌సింగ్, రిటైరైతే నువ్వేం చేస్తావో చెప్పు!''

''ఒక శత్రువు కావాలని పేపర్లో ప్రకటన ఇస్తాను.''

అందరూ పకపకల్తో తమ సూట్‌కేసులు సర్దుకుని నిలబడ్డారు.

మరుసటి ఆదివారం....

ఒక విలాసవంతమైన, అందమైన బంగళా ముందు ఒక్కసారిగా చాలా కార్లు ఆగాయి. వారంతా ఒకర్నొకరు చూసుకుని ఆశ్చర్యపడ్డారు. తర్వాత గట్టిగా నవ్వుతూ అన్నారు. ''ఇంతవరకు ఒక స్నేహితుడు కూడా దొరకని ఆ ప్రబుద్ధుడెవరో చూద్దాం.''

వారంతా బిగ్గరగా నవ్వుకుంటూ ముందుకు సాగారు. ఎంతో విలాసవంతమైన ఇల్లు. పూలతో నిండిన లాన్. వాచ్‌మెన్ అందరి పేర్లూ అడిగాడు. తర్వాత ముందుకు సాగి మెల్లగా బెల్ నక్కాడు.

చిరునవ్వుతో ఒక వ్యక్తి తలుపు తెరిచాడు. ఎత్తయిన విగ్రహం, మధ్యవయస్సు, తెల్లని ఖద్దరు చొక్కా, పైజామా, తలనిండా తెల్లని జుట్టు.

''మీరు?.. మీరెవరు? సారీ, నేను మిమ్మల్ని గుర్తుపట్టలేదు.''

''మేము మీ స్నేహితులైన తర్వాత కూడా మీరు మమ్మల్ని గుర్తుపట్టలేరు'' స్వరణ్‌సింగ్‌తోపాటు అందరూ గట్టిగా నవ్వసాగారు.

''మంచిది, మంచిది! మీరంతా నా స్నేహితులు కావడానికి వచ్చారా! రండి, రండి! ఆయన ఒకప్రక్కకు వంగి, ఎంతో సహృదయంతో అందర్నీ లోపలికి ఆహ్వానించాడు. ఒక ఖరీదైన డ్రాయింగ్ రూంలో కూర్చోబెట్టి అన్నాడు.

''నాపేరు శ్యామ్. నేనొక ఆర్కిటెక్టెని. కానీ ఏమీ నిర్మించలేకపోయాను. కేవలం పడగొట్టాను. ఇంకా... ఇంకా ఏం చెప్పేది?''

ఆయన అటూ, ఇటూ చూస్తూ తలగోక్కోసాగాడు.

''నేనెవర్నో నాకే తెలీదు.''

అందరూ నవ్వసాగారు.

డ్రాయింగ్ రూంలో మోడ్రన్ ఆర్ట్ పెయింటింగ్స్ వున్నాయి. ఖరీదైన ఫర్నిచర్, ఒక ఎత్తయిన ప్రదేశంలో పాలరాతితో చేసిన మీరా విగ్రహం, చేతిలో ఇక్తారాతో, తలవంచుకుని కూచుని వుంది. ''కౌన్ గలీ గయియో శ్యామ్'' - 'ఏ వీధిలో దాగి వున్నావో శ్యామ్'' అని ఆలోచిస్తున్నట్లుంది.

టేబుల్ మీద ఖాళీ బీర్ బాటిల్, నింపిన గ్లాసు,

సెల్‌ఫోన్, న్యూస్‌పేపరు వున్నాయి.

అందర్నీ కూచోబెట్టిన తర్వాత, ఆయన టేబుల్ మీద నుంచి బీర్‌గ్లాసు, సీసా తీశాడు. ఆయన చేతులు వణికి గ్లాసు జారి నేలమీద పడింది. గాజు ముక్కలు చెల్లాచెదరుగా పడ్డాయి. అతను సిగ్గుపడుతూ మావైపు చూశాడు.

"సారీ, మా ఇంట్లో ప్రతి వస్తువు పగిలిపోతుంది"

"ఏం ఫర్వాలేదు. గాజుగ్లాసు కదా... మీ చేతిలోంచి జారిపోయింది" నాయక్ నవ్వుతూ అన్నాడు.

"అవును, నా చేతిలోంచి ప్రతి వస్తువు జారిపోతుంది. చెల్లాచెదరు కావడానికి ఒక నెపంకోసం వెదుకుతుంది". గ్లాసు పగిలిన శబ్దం విని, నౌకరు లోపలికొచ్చాడు. చెల్లాచెదరుగా పడివున్న గాజు ముక్కల్ని అతను ప్రోగుచేశాడు. నేల శుభ్రం చేశాడు.

డా. నాయక్ అన్నాడు – "మీకొక స్నేహితుడు కావాలని తెలిసి, సరే, మరో స్నేహితుడు దొరికాడని మేమందరం అనుకున్నాం."

"మరొకరా?" ఆయన వ్యంగ్యంగా చిరునవ్వుతో మమ్మల్ని చూశాడు. మేమంతా నవ్వాము.

"నేను ఉర్దూ ప్రొఫెసర్ని. డా. ఇంతియాజ్‌ని." ఇంతియాజ్ ఆయన వైపు చేయి సాచాడు. ఆయనెంతో ఉద్విగ్నంగా చేయి పట్టుకుని ముద్దాడాడు.

"నేను, డా. స్వరణ్‌సింగ్, బారిస్టర్ని."

"నేను రమేష్‌చంద్ర, డి.ఐ.జి, పోలీస్. కానీ నానుంచి దూరంగా పరుగెత్తకండి. నేను యూనిఫాం వదిలేసి వచ్చాను."

"నేను రషీద్ నియాజీ". రషీద్ ఆయన చేయి పట్టుకున్నాడు.

"వీరేమీ చెయ్యటం లేదు. కవిత్వం చెబుతుంటారు". ఇంతియాజ్ నవ్వుతూ అన్నాడు.

"మీరు వీరి పట్ల జాగ్రత్తగా వుండండి. లేకుంటే ఠక్కున కొత్త గజల్ వినిపించడం మొదలెడతాడు" అందరూ కలిసి గట్టిగా నవ్వారు.

"బహుశా రషీద్ ప్రపంచంలో అందరికంటె మంచిపని చేస్తున్నారు. ముక్కలై చెల్లాచెదరవుతున్న ఈ అలజడిలో ప్రేమకు, శాంతికి, రక్షణ రషీద్ గజల్లోనూ, మీరా గీతాల్లోనూ మాత్రమే దొరుకుతుంది."

శ్యామ్, రషీద్‌తో చేయి కలుపుతూ అన్నాడు.

ఇతను చెడ్డవాడు కాదన్నట్లు అందరూ పరస్పరంగా చూసుకున్నారు.

"మిమ్మల్ని కలవటం ఎంతో బాగుంది" స్వరణ్‌సింగ్ ఎంతో సంతోషంగా అన్నాడు.

"మాకు కూడా మీ ఇంటికి రావడం చాలా బాగుంది" ఇంతియాజ్ చిరునవ్వుతో అన్నాడు.

"నిజమే, మనది కాని ఇంటికి రావడం ఎప్పుడూ బాగానే వుంటుంది." ఆయనెంతో నిర్లక్ష్యంగా అన్నాడు. కానీ రషీద్ ఆయన్ని ఎంతో పరిశీలనగా చూశాడు. ఆయన అందరి మనసుల్లోని మాట చెప్పాడా అన్నట్లు.



"అవును, ఆమె ప్రస్తుతం తన స్నేహితుడు రాజన్ సిన్హాతో కలిసి కాశ్మీర్ వెళ్ళింది. అతను కూడా ప్రసిద్ధ గాయకుడు. అతని స్వరం, రాగం, నిర్మలను తన వెంట తీసుకువెళతాయి."

"మొదట మేమందరం మిమ్మల్ని రాత్రికి కలవాలని ప్రోగ్రాం వేసుకున్నాం. బహుశా రాత్రిపూట మీరు బిజీగా వుంటారేమోనని మళ్ళీ అనిపించింది."

"లేదు. మీరు రాత్రికి కూడా రండి. రాత్రికి, పగలుకి తేడా ఏముంది? నాకు మాత్రం ఒక్కోసారి రాత్రి వస్తుంది, ఒక్కోసారి ఎప్పటికీ రాదు" ఆయన సిగరెట్ కేస్ వైపు చేయిసాచాడు. మళ్ళీ స్వరణ్‌సింగ్‌ను చూసి ఆగిపోయాడు.

"సారీ!" తర్వాత నౌకర్ని పిలిచి టీ తీసుకురమ్మన్నాడు.

"మీరు చాలా బాగా మాట్లాడతారు" రమేష్ చిరునవ్వుతో అన్నాడు.

"నిజమే, మాటలు మాత్రమే బాగుంటాయి."

"మీరు మా క్లబ్‌లో మెంబర్‌గా చేరండి. అక్కడ మేము చదరంగం కూడా ఆడుతుంటాము."

"ఐ యామ్ వెరీ సారీ! నాకు చెస్ రాదు. ప్రతిసారీ ఓడిపోతాను."

ఆయన ఇటు, అటు చూసి నిస్సహాయంగా అన్నాడు, "ఏం చేసేది? టి.వి. చూస్తే మతం, సైన్సు, రాజకీయాలు, ఇంటినుంచి, బయటి ప్రపంచంలో దోపిడీలు, అసహ్యాకరమైన అంధకారం అలుముకుని వుంది. పేస్‌మేకర్ మెషీన్ నా గుండె కొట్టుకునేట్లు వివశుణ్ణి చేస్తుంది.

"మీరు చెప్పింది నిజం" రషీద్ ఆయన చేయి పట్టుకున్నాడు.

"పిల్లలు నాకు దూరంగా వెళ్ళిపోయారు. స్నేహితులకు నాతో హోళీ ఆడుకోవడం గుర్తుండదు. శ్రీమతికి తన వంచన, నా మూర్ఖత్వం గుర్తొస్తాయి. ఉదయం – సాయంత్రాల్లా ఇప్పుడు మేమిద్దరం ఎన్నటికీ కలిసి కూచోలేము."

"ఇది ప్రతిచోట జరుగుతున్నది. ప్రస్తుతం ప్రపంచంలో ప్రేమ మాయమైపోయింది" రషీద్ అన్నాడు.

"ఇప్పుడు ప్రపంచమంతా ఆ చీకటి నక్షత్రాల్లో కలిసిపోయింది. అక్కడ ఆక్సిజన్‌గానీ, వెలుతురుగానీ వుండదు."

"మీ ఫ్యామిలీ ఎక్కడుంది? ఇంట్లో మీతోపాటు ఇంకెవరున్నారు?" స్వరణ్‌సింగ్ టాపిక్ మార్చాలనుకున్నాడు.

"మా అబ్బాయి రామ్ కంప్యూటర్ ఇంజనీర్. వాడు తన ఆఫీసులో కంప్యూటర్ ముందు చెవులు మూసుకుని కూచుని వుంటాడు. నయనకు వివాహమయింది. ఆమె అమెరికా వెళ్ళిపోయింది. మా శ్రీమతి నిర్మలాశ్యామ్ గొప్ప పేరున్న ఆర్టిస్టు."

"నిర్మలా శ్యామ్?" మేమంతా ఉలిక్కిపడ్డాను.

"ఆవిడ ఎంతో ప్రసిద్ధి చెందిన ఆర్టిస్ట్ కదా? ఆవిడ మీ శ్రీమతా?"

"అవును, ఆమె ప్రస్తుతం తన స్నేహితుడు రాజన్ సిన్హాతో కలిసి కాశ్మీర్ వెళ్ళింది. అతను కూడా ప్రసిద్ధ గాయకుడు. అతని స్వరం, రాగం, నిర్మలను తన వెంట తీసుకువెళతాయి."

"అయితే, ఇది 'నిర్మలాశ్యామ్' గారి ఇల్లన్న మాట! మీ ఇంటికి రావటం మాకెంతో సంతోషంగా ఉంది" ఇంతియాజ్ సంతోషంగా అన్నాడు.

"మీ పోట్రైట్ కూడా ఆవిడే చిత్రించారా?"

అందరూ గోడకు వేలాడుతున్న శ్యామ్ పోట్రైట్ చూడసాగారు.

"అవును, ఆవిడ ఎన్నో రంగుల కలయికతో నా స్వేచ్ఛారూపం ప్రతిబింబింపచేశారు" శ్యామ్ నవ్వుతూ అన్నారు. "ఇంత అందమైన ఫ్రేం లోపల ఒక మేకుకు తగిలించి నన్నెంత ఎత్తులో ఉంచిందో చూడండి. చాలా గొప్ప ఎక్స్‌పర్ట్ ఆవిడ" శ్యామ్ మాటలకు అందరూ మౌనంగా వున్నారు.

"కానీ, మీరు గమనించండి. ఒక మేకుకు తగిలించి ఇంత ఎత్తులో కూచుని నేను ఈ ఇంటిని చూస్తూ వున్నాను. ఈ ఇల్లు ఒక థియేటర్‌లో ఖాళీ హాల్‌లా అనిపిస్తోంది. ఇక్కడ అందరూ వారివారి పాత్రలు పోషించి వెళ్లినట్లుంది."

"శ్యామ్‌గారూ, మీ మాటలు వింటుంటే మీరు గొప్ప కవి అనిపిస్తోంది" రషీద్ మాటలకు అందరూ నవ్వారు.

"లేదు, రషీద్ గారూ నాలాంటి వారు కవిత్వం చెప్పలేనూ లేరు. మనస్ఫూర్తిగా నవ్వనూ లేరు. అనుమానం, స్వార్థం, ఆత్మరక్షణల చట్రంలో బందీలవుతారు. లైటర్ వెలిగించి ప్రపంచంలోని ప్రతి మంచినీ చూస్తారు. తమ వంచనతో బూడిద చేసి విదిలించేస్తారు."

"ఓహ్! ఎంత మంచిమాట చెప్పారు మీరు!" ఇంతియాజ్ ఆనందంతో ఆయన చేయి పట్టుకున్నాడు.

"మీరంతా మేధావులు. మీకు బాధ కలిగించే రీతిలో నేను మాట్లాడలేదు కదా?"

"అయ్యో! లేదండి. మీరు మాట్లాడడానికి ఎందుకు భయపడుతున్నారు?" స్వరణ్‌సింగ్ నవ్వుతూ అన్నాడు.

"లేదు, నాకు నేను తప్ప ఎవరికీ భయపడను. కోపమొస్తే, అన్నీ చెల్లాచెదరుగా విసిరిపారేస్తాను. మళ్ళీ ఏదో దొరుకుతుందనే నమ్మకంతో ఖాళీ ఇంట్లో తిరుగుతూ వుంటాను."

"అయితే అసలు సమస్య మీ ఒంటరితనమన్న మాట?" డా. నాయక్ శ్యామ్ జబ్బును పసిగట్టాడు.

"నాకెన్ని జబ్బులున్నాయో తెలీదు డాక్టరుగారూ! నేను ఒక కథలో అసంపూర్ణ పాత్రధారిని. రాసిరాసి చెరిపేసిన పాత్రలాంటివాణ్ని."

"అందుకనే మీకొక స్నేహితుడు కావాలి."

"మీకిప్పుడు ఐదుగురు స్నేహితులు దొరికారు" స్వరణ్‌సింగ్ ప్రేమగా ఆయన చేయి పట్టుకున్నాడు.

"మీరు ఒంటరితనంతో భయపడేందుకు, మేము మిమ్మల్ని ఒంటరిగా వుండనివ్వం" రషీద్ ఆయన చేయి పట్టుకున్నాడు.

"అవును, మిత్రమా! మీరీ ఇంట్లో ఒంటరిగా ఎలా కాలక్షేపం చేస్తున్నారు?"

"సమయం ఎక్కడ ఆగుతుంది? అది గడచిపోతూనే వుంటుంది. నేను షెల్ఫ్ తెరచి గడచిపోయిన కాలాన్ని వెదుకుతుంటాను."

"గడచిపోయిన కాలాన్ని మేము కూడా వెదుకుతుంటాము" రషీద్ ఉదాసీనంగా అన్నాడు. "కానీ, ఆ కాలం ఎక్కడ దొరుకుతుంది?"

"దొరుకుతుంది కూడా" శ్యామ్ ఏదో ఆలోచిస్తూ అన్నాడు.

"ఎవరైనా మిమ్మల్ని తమ జ్ఞాపకాల్లో బంధించి వుంటే..." మళ్ళీ అందరూ మౌనంగా వుండిపోయారు. ఇక మాట్లాడడానికేమీ లేదన్నట్టు.

మళ్ళీ ఇంతియాజ్ అడిగాడు. "మేమంతా రావడం మీకెలా అనిపించింది?"

"ఎంతో బాగుంది" ఆయన నలుదిక్కులూ చూసి అన్నాడు.

ఇంట్లో ప్రతి వస్తువూ, అది ఎలా వుందో, అలాగే వుంది" ఆయన మాట విని అందరూ మౌనంగా వున్నారు.

"క్షమించండి శ్యామ్! మిమ్మల్ని ఒకటడగనా! మీరు దేవుణ్ణి నమ్ముతారా?" ఇక ఆయన్ని మతం – విశ్వాసం వైపు మళ్ళించాలనుకున్నాడు రమేష్.

"అవును.." అతను తల వంచుకుని మెల్లగా అన్నాడు. "నేను దేవుణ్ణి నమ్ముతాను. ఎందుకంటే నేను చేసే ప్రతి వంచనకు, తప్పుడు పనికి, మోసానికి, అతణ్ణే బాధ్యుణ్ణి చేస్తాను కాబట్టి."

"అలాగా, అయితే, మీరు దేవుడంటే భయపడరా?"

"లేదు, నాకు నేను తప్ప, మరెవరికీ భయపడను. ఇతరుల్ని మోసగిస్తే మజాగా వుంటుంది. కానీ మనల్ని మనం మోసగించుకుంటే ఆ పాపం ఎప్పుడూ మన వెంటే వుంటుంది" ఆయన తల వంచుకుని ఏదో కోర్టులో సాక్ష్యం చెబుతున్నట్టుగా అన్నాడు.

"మీరందరూ నా స్నేహితులు కావాలనుకుంటున్నారు. కాబట్టి, నేను ఎన్నో హత్యలు, దోపిడీలు, మోసాలు చేశానని అంగీకరిస్తున్నాను. నా శ్రీమతి పట్ల కపట ప్రేమ నటించాను. మా పిల్లల్ని వారెంచుకున్న దారిలో వెళ్ళకుండా ఆపాను. నాకు నేను కూడా న్యాయం చేసుకోలేకపోయాను. నా కలల్ని, నా కోరికల్ని, అన్నింటినీ గొంతు నొక్కేశాను."

"మీరు హత్యలు కూడా చేశారా?" అందరూ ఉలిక్కిపడ్డారు.

"అవును.. నేను నా సంకల్పాన్ని చంపేశాను. నా సంకల్పం నన్ను మనసులోని మాట రోషన్‌తో చెప్పమని ఉసిగొల్పేది. కానీ నా మనసులోని మాటను చెప్పలేకపోయాను. తర్వాత నా మనసును ఉత్తరాల రూపంలో ఆవిష్కరించనా. కానీ ఆ ఉత్తరాల్ని బయటపెట్టకుండా దాచేశాను. ఎన్నోసార్లు రోషన్ నేనేమైనా చెబుతానని వచ్చింది. నా వాలిన కళ్ళలో దేనికోసమో వెదికింది. తుదకు పాకిస్తాన్ వెళ్ళిపోయింది. తర్వాత హిందుస్థాన్ – పాకిస్తాన్‌ల మధ్య నన్ను, రోషన్ నుంచి దూరం చేయడానికి సరిహద్దులేర్పడ్డాయి. ప్రపంచమంతటా అసత్యం, మోసం, అన్యాయపు చీకట్లు అలుముకున్నప్పుడు, నా ఇంటి దీపంతో నిజాయితీ, ప్రేమ జ్వాలలు వెలిగించాలని, నేనీ ఇల్లు కట్టుకున్నాను. కానీ, అసత్యం, మోసం, స్వార్థమనే పెనుగాలికి ఆ దీపాలన్నీ ఆరిపోయాయి. నా చేతుల్లోనే ఇంట్లోని ప్రతి వస్తువు పగిలిపోయింది."



## శత్రువులంటే వాళ్ళే

**చీటికీ** మాటికీ చిర్రుబుర్రులాడుతోంది. అసలు ప్రెస్‌మీట్లంటే చికాకుపడుతోంది. ఇంతకీ ఎవరూ అని అడక్కండి ఆవిడే రియా సేన్. ఎవరు ఏమన్నారోగానీ... నన్నెందుకూ అలా చూస్తారు జర్నలిస్టులు. ఎలాంటి డ్రెస్సులేసుకున్నా, ఎలాంటి చెప్పులేసుకున్నా చిలవలు పలవలుగా చెప్పుకుంటున్నారు. కొత్తగా నేనే వేసుకున్నట్టు చెబుతారు. ఇక బాయ్‌ఫ్రెండుతో కనిపిస్తే చాలు లింకు అంటగట్టేసి చెబుతారు. వీళ్ళతో పెద్ద న్యూసెన్సు అవుతోంది. ముందే ఇండస్ట్రీలో పుకార్లతో ఛస్తుంటే వీళ్ళదొకటి అంటూ రియా తెగ ఫీలైపోతోంది. జర్నలిస్టులంటే పెద్ద శత్రువులుగా చూస్తోందిట!

ఆయన మాటలు విని కొంతసేపు అందరూ మౌనంగా వున్నారు. తర్వాత రమేష్ ఆయన్ని సముదాయించాడు. "అవును మిత్రమా! జీవితంలో మనమేదైతే చేయకూడదనుకుంటామో, ఆ పనులన్నీ విధిలేక చేస్తాము."

"మీరింత చిన్నచిన్న విషయాలకే ఎందుకింత బాధపడుతున్నారు?" రషీద్ దగ్గరగా వెళ్ళి ఎంతో ప్రేమగా ఆయన చేయి పట్టుకున్నాడు. ఆయన వంచిన తల పైకెత్తాడు.

"మీరు వీటిని చిన్నచిన్న విషయాలంటున్నారా?" ఆయన తల వంచుకుని అన్నాడు.

"నేను ఒకప్పుడు ఆర్కిటెక్ట్‌ని. ఎన్నో డ్యాములు నిర్మించాను. లక్షల్లో లావాదేవీలు జరిపాను. నిర్మాణం బాగా లేనందున ఆ వంతెన కూలిపోయింది. ఇద్దరు కూలీలు దానికింద నలిగి చనిపోయారు."

"అలాంటి తప్పులు అందరం చేస్తాము. ఈ విషయాన్నీ మరచి మిమ్మల్ని మీరు సముదాయించుకోండి" డా. నాయక్ ఆయన్ని పరిశీలనగా చూశాడు.

"రేపు మీరు మా క్లినిక్‌కి రండి. నేను మీ ఎంజియోగ్రాం చూస్తాను"

"లేదు, లేదు" ఆయన భయపడ్డాడు.

"మీరేం చేస్తారు? నా గుండె పరిస్థితి తెలుసుకుని?"

అందరూ నవ్వారు.

"నా హృదయ పరిస్థితిని నాకు నేనే చెప్పుకోవాలనుకుంటున్నాను."

కొంతసేపు అందరూ మౌనంగా వున్నారు. తర్వాత ఆయన తన రెండు చేతులు నులుముకుంటూ మెల్లగా తనలో తాను మాట్లాడుకోసాగాడు.

"మీరంతా నా మాట విని బహుశా నవ్వుతారు. కాల్‌బెల్ శబ్దం విని నేను తలుపు తెరవగానే ఎదురుగా నేనే నిలబడి ఉండాలని, న్యూస్ పేపర్లో ఈ ప్రకటన ఇచ్చాను."

మళ్ళీ ఆయన నిస్సహాయంగా చేతులు నులుముకుంటూ, ఎవరితోనో చెబుతున్నట్లుగా అన్నాడు – "నేను నా అపరాధాల్ని, అహాన్ని, మన్నించి, నాతో నేను చేయి కలపడానికి సిద్ధపడటం ఎంత అసంబద్ధంగా వుంటుంది."

★